Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

గురువారం
10 అక్టోబర్ 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 154
పేజీలు : 6
వెల : 3/-

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్


Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar

# ఇదెక్కడి రాజనీతి....

- దేశవ్యాప్తంగా ఇండియా కూటమి
- కాశ్మీర్ లో మాత్రం కాంగ్రెస్ కూటమా?
- హర్యానాలో గెలిస్తే రాహుల్ చెరిశ్మా..
- ఓడితే మాత్రం ఖర్గే ఖాతాలోనా..
- కాంగ్రెస్ మార్క్ అంటే ఇదేనా.. ఆరు సీట్లు గెలిచిన కాంగ్రెస్
- కాశ్మీర్ హస్తగతం ఎలా... నేషనల్ కాన్ఫరెన్స్ ఘనవిజయమని చెప్పలేమా ఇదేమి దౌర్భాగ్యం .. దేశవ్యాప్తంగా చర్చ....


**శుభ తెలంగాణ హైదరాబాద్...**

గడచిన సార్వత్రిక ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా డజన్ కు పైగా ఆయా రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలతో జత కట్టిన కాంగ్రెస్ ఇండియా కూటమి పేరుతో ఎన్నికల బరిలో పోటీ చేసి గెలుపు ఓటమిలను చవిచూసింది.కాంగ్రెస్ పార్టీ జమ్మూ కాశ్మీర్ ఎన్నికల్లో మాత్రం ఇండియా అనే కూటమి పేరు ఎత్త కుండా కేవలం కాంగ్రెస్ కూటమి అనే పేరుతో ఎన్నికల బరిలో దిగడం దేశ ప్రజలకు తెలిసిన విషయమే .ఆది నుంచి జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక దేశమనే భ్రమలు కల్పిస్తూ ప్రజలను మభ్యపెడుతూ వేర్పాటువాద ప్రాంతీయ పార్టీలు హవా కొనసాగించిన విషయం విధితమే.గతంలో జరిగిన ఎన్నికలలో అక్కడ జాతీయ పార్టీలైన కాంగ్రెస్,బీజేపీ నామ మాత్రపు ప్రభావం చూపించేవి అనేది వాస్తవమే. దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా - మిగతా3లో





## హర్యానా ప్రజలు కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మలేదు

- ఇప్పటికైనా రాహుల్ బుద్ధి తెచ్చుకోవాలి
- మోదీ మమ్మల్ని బెదిరించేందుకు ప్రయత్నించాడు
- మా చెల్లిలిని జైల్లో పెట్టారు. అయిన సరే మేము తల వంచలేదు
- ఇచ్చిన హామీల అమలుకు పైసల్లేవంట..
- కానీ మూసీ ప్రక్షాళనకు రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట..
- రేవంత్‌పై కేటీఆర్ ఫైర్



**శుభ తెలంగాణ హైదరాబాద్**

కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. హర్యానాలో ఏడు గ్యారంటీలంటూ మోసం చేయబోయరు. కానీ కాంగ్రెస్ మోసాలను గుర్తుపట్టి వాళ్లు ఆ పార్టీకి సరైన బుద్ధి చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ బుద్ధి తెచ్చుకోవాలి. మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చండి. లేదంటే మీకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పటం ఖాయం. రాష్ట్రంలో ప్రతి పౌరుడు ఇప్పుడు కేసీఆర్ అధికారంలో లేరన్న బాధలో ఉన్నారు. పేదల కోసం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారు. కేసీఆర్, బీఆర్ఎస్ ఉన్నంత వరకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదు. సెక్యులరిజాన్ని కొనసాగిస్తాం. మనిషి మనిషిగా చూస్తూ భవిష్యత్‌లోనూ - మిగతా3లో



## దేశాన్ని కులాల వారీగా కాంగ్రెస్ విభజిస్తోంది

- ప్రధాని మోదీ ఘాటు వ్యాఖ్యలు..
- హిందువుల మధ్య చిచ్చుపెట్టి తగాదాలు సృష్టించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్నీ వాడుకుంటోంది
- 'సర్వజన్ హితయే, సర్వజన్ సుఖయే' అనే సనాతన భావాన్ని విచ్ఛినం చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు
- హిందూ సమాజాన్ని విభజించి తమ గెలుపు ఫార్ములాగా మార్చుకోవడమే కాంగ్రెస్ రాజకీయ ఎజెండా

# ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్

- తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం..
- మరో 24గంటల్లో కమిషన్ ఏర్పాటు
- సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై కొన్ని రోజులుగా కాంగ్రెస్ సర్కార్ కసరత్తు
- ఆ కమిషన్ నివేదిక వచ్చాకే ఉద్యోగ నోటిఫికేషన్లు: సీఎం రేవంత్ రెడ్డి
- ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం
- 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఈ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం
- నిర్ణీత గడువులోగా నివేదికను సమర్పించాలని ఏకసభ్య కమిషన్‌కు సూచన



**శుభ తెలంగాణ హైదరాబాద్**

ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నివేదిక వచ్చాకే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే నోటిఫికేషన్లు ఇవ్వాలన్నారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సూచించారు. 24 గంటల్లో కమిషన్‌కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఏకసభ్య కమిషన్ నిర్ణీత గడువులోగా నివేదికను సమర్పించాలని సూచించారు. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు - మిగతా3లో

# దీపావళికి 2 డీఏలు!



- ఉద్యోగులకు ఇచ్చే యోచనలో సర్కారు
- ఇప్పటికే పెండింగ్‌లో 4.. ఈ ఏడాది జూలైతో జత కలిసిన ఐదో డీఏ
- కనీసం 3 ఇవ్వాలంటున్న ఉద్యోగులు.. ఒక్కో డీఏ చెల్లింపునకు ఏటా 1200 కోట్లు
- ఎరియర్స్‌తో కలిపి 4 డీఏలు ఇస్తే ప్రభుత్వంపై ఏటా రూ.7900 కోట్ల భారం

**శుభ తెలంగాణ హైదరాబాద్**

ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏల్లో రెండింటిని దీపావళి నాటికి ఇవ్వాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఏడాది జూలై 1న ఐదో డీఏ కూడా జత కలవడంతో.. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ఇవ్వాల్సిందేనని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఇందుకోసం సంఘాల ప్రతినిధులు నిత్యం ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరుతూ పది నెలలుగా ప్రభుత్వం చుట్టూ తిరుగుతున్నా.. సర్కారు సానుకూలంగా స్పందించడంలేదంటూ వారు అసంతృప్తిగా ఉన్నారు. - మిగతా3లో

# జర్నలిస్టు గౌతమ్ గౌడు అరెస్ట్ రాజకీయ ప్రయోజనాల కోసమే

## న్యాయవాది జక్కుల లక్ష్మణ్

### హైకోర్టు ఇప్పటికే మూడు కేసుల విషయంలో గౌతమ్‌పై 'నాట్ టు అరెస్ట్' ఆర్డర్ ఇచ్చింది

**(శుభ తెలంగాణ/హైదరాబాద్)**

సీనియర్ జర్నలిస్టు గౌతమ్ గౌడు ట్విటర్‌లో రేవంత్ రెడ్డి పేరు మీద పెట్టిన కొన్ని పోస్టులపై వివాదం చెలరేగింది.దీనిపై గౌతమ్ గౌడ్ తరపు న్యాయవాది జక్కుల లక్ష్మణ్ మాట్లాడుతూ 28 రోజుల క్రితం సంజీవ రెడ్డి అనే వ్యక్తి సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేసినప్పటికీ,సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ జరపకుండా నేరుగా 67 ఐటీ యాక్ట్, 353 క్లాస్ 1బీ, 353 క్లాస్ 2,352,193,196 బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారని.ఈ సెక్షన్ల ప్రకారం గౌతమ్ గౌడుకు నోటీసులు ఇచ్చి వదిలేయాల్సి ఉందని,అరుణేశ్ కుమార్ వెర్సెస్ హైకోర్టు తీర్పు స్పష్టం చేస్తుందని.కానీ,సరిగా విచారణ చేయకుండానే లుక్ అవుట్ సర్క్యులర్ (ఎల్ఓసీ)జారీ చేసి నిన్న మధ్యాహ్నం బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో గౌతమ్ గౌడును అరెస్ట్ చేయడం సరి కాదని."గౌతమ్‌ను టెర్రరిస్టులా ట్రీట్ చేయడం హేయమైన చర్య అని. ఇప్పటికే హైకోర్టు మూడు కేసుల విషయంలో 'అరెస్టు చేయరాదు'అని ఆదేశాలు జారీ చేసింది.అయినప్పటికీ, కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసి అతడిని అరెస్ట్ చేయడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని"అని మండిపడ్డారు. అలాగే,గౌతమ్‌పై పెట్టిన కేసులు కావాలనే రాజకీయ కారణాలతో వేస్తున్నారని ఆయన ఆరోపించారు."ఒక మీడియా సంస్థను దెబ్బతీయడానికి గౌతమ్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు.ఇది పూర్తిగా రాజకీయ లక్ష్యాల కోసం జరుగుతోంది "అని న్యాయవాది జక్కుల లక్ష్మణ్ పేర్కొన్నారు.



**హైకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించిన పోలీస్ చర్యలు**


ఇప్పటికే హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం,గౌతమ్‌పై మూడు కేసుల విషయంలో 'నాట్ టు అరెస్ట్' ఆదేశాలు ఉండగా,పోలీసులు వాటిని పట్టించుకోకుండా లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేయడం సరికాదని,గౌతమ్ గౌడును వెంటనే విడుదల చేయాలని న్యాయవాది జక్కుల లక్ష్మణ్ బుధవారం సంబంధిత కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం జరిగింది.

# దేశాన్ని కులాల వారీగా కాంగ్రెస్ విభజిస్తోంది

**నాగ్‌పూర్:** మహారాష్ట్ర ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీపై ప్రధాని నరేంద్ర మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ కుల, మత ప్రాతిపదికన విభజించేందుకు ప్రయత్నిస్తోందని మోదీ ఆరోపించారు. హిందువుల మధ్య చిచ్చుపెట్టి తగాదాలు సృష్టించేందుకు వచ్చిన ప్రతి అవకాశాన్నీ వాడుకుంటోందని ఆయన మండిపడ్డారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో ఇవాళ(బుధవారం) నాడు 10మెడికల్ కళాశాలల ప్రారంభోత్సవం సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు.
'సర్వజన్ హితయే, సర్వజన్ సుఖయే' అనే సనాతన భావాన్ని విచ్ఛినం చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని ప్రధాని మోదీ ఆగ్రహించారు. ఆ పార్టీ పూర్తిగా మతతత్వ, కులతత్వ ప్రాతిపదికన ఎన్నికల్లో పోరాడుతోందని ధ్వజమెత్తారు. హిందూ సమాజాన్ని విభజించి తమ గెలుపు ఫార్ములాగా మార్చుకోవడమే కాంగ్రెస్ రాజకీయ ఎజెండా అని అన్నారు. సర్వజన్ హితయే- సర్వజన్ సుఖాయే అనే భారతీయ సంప్రదాయాన్ని ఆ పార్టీ నేతలు అణచివేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన చెప్పారు.

**రూ. 7,600కోట్లతో అభివృద్ధి పనులు..**

ఈ సందర్భంగా మహారాష్ట్రలో 10వైద్య కళాశాలల



ప్రారంభోత్సవం సహా రూ. 7,600కోట్ల విలువైన పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ముందుగా ఆయన 10 వైద్య కళాశాలలను ప్రారంభించారు. ముంబై, నాసిక్, జల్నా, అమరావతి, గడ్చిరోలి, బుల్డానా, వాషిం, భండారా, హింగోలి, అంబర్‌నాథ్(థానే)లలో వైద్య కళాశాలలను మోదీ ఏక కాలంలో ప్రారంభించారు. నాగ్‌పూర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును అప్‌గ్రేడ్ చేసేందుకు రూ. 7వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే పనులకు ప్రధాని శంకుస్థాపన చేశారు. దీని ద్వారా విమానాశ్రయం అప్‌గ్రేడ్, విమానయానం, పర్యాటకం, లాజిస్టిక్స్, హెల్త్‌కేర్‌తో సహా బహుళ రంగాల్లో నాగ్‌పూర్, విదర్భ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. అదే విధంగా షిర్డీ విమానాశ్రయంలో రూ. 645కోట్లతో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ నూతన భవనానికీ నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. షిర్డీకి వచ్చే పర్యాటకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించడంలో ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఊపందుకున్న ప్రచారం..**

ఇదిలా ఉండగా మహారాష్ట్ర ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉండడంతో అన్నీ పార్టీలు దూకుడు పెంచాయి. అయితే ఈ కార్యక్రమంలో భాగంగా కొన్నేళ్లుగా మహాయుతి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రధాని మోదీ ప్రస్తావించారు. మహారాష్ట్రలో మెట్రో విస్తరణ, విమానాశ్రయాలను అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, సౌరశక్తి, టెక్స్‌టైల్స్‌కు సంబంధించి పలు పథకాలు ప్రారంభిస్తున్నామని అన్నారు. అతిపెద్ద కంటైనర్ పోర్ట్ వధావన్ పోర్టుకు పునాది వేశామని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామని, కేంద్ర ప్రభుత్వం మరాఠీ భాషకు శాస్త్రీయ భాష హోదా కల్పించిందని ప్రధాని మోదీ గుర్తు చేశారు.

## హర్యానా ఓటమిపై రాహుల్ తొలి స్పందనిదే



న్యూఢిల్లీ: హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో చేదు అనుభవం ఎదురుకావడం, బీజేపీ గతంలో కంటే ఎక్కువ సీట్లతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించడంపై కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తొలిసారి స్పందించారు. హర్యానాలో ఊహించని ఫలితాలు రావడంపై తమ పార్టీ విశ్లేషణ చేస్తుందని అన్నారు. ఇదే సమయంలో కౌటింగ్ సమయంలో అవకతవకలు జరిగినట్టు పలు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి తమ పార్టీ నేతలు చేస్తున్న ఫిర్యాదులను ఎన్నికల సంఘం దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు నిరంతరం పనిచేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని అన్నారు. ప్రజల హక్కుల కోసం, సామాజిక, ఆర్థిక న్యాయం, నిజం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల గళాన్ని తాము వినిపిస్తూనే ఉంటామన్నారు. జమ్మూకశ్మీర్‌లో తమను గెలిపించిన రాష్ట్ర ప్రజలకు రాహుల్ మరో ట్వీట్‌లో కృతజ్ఞతలు తెలిపారు. ఈ గెలుపు మన రాజ్యాంగం సాధించిన విజయమని, ప్రజాస్వామ్య ఆత్మగౌరవానికి దక్కిన విజయమని అభివర్ణించారు. కాగా, హర్యానా కౌంటింగ్ ప్రక్రియలో పలు అవకతవకలు జరిగాయని, కొన్ని జిల్లాల్లో ఈవీఎంల పనితీరుపై అనుమానాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్తామని స్పష్టం చేసింది. హర్యానా ఎగ్జిట్ ఫలితాలకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ 37 సీట్లకే పరిమితమై మెజారిటీ మార్క్‌కు దూరంగా ఉండిపోయింది.

# కాంగ్రెస్‌కి అతివిశ్వాసం మితిమీరింది

హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ ఇచ్చాయి. హస్తం పార్టీ అంచనాలను తలకిందలు చేస్తూ.. బీజేపీ హ్యాట్రిక్ విజయం నమోదు చేసింది. ఈ అనూహ్య ఫలితాలతో ఆ పార్టీలో అంతర్మథనం మొదలైంది. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్ వైఖరిపై మిత్రపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో తన భాగస్వామ్య పక్షాలను హస్తం పార్టీ పట్టించుకోలేదని మండిపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి అతివిశ్వాసం మితిమీరిందని విమర్శిస్తున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో త్వరలో దేశ రాజధాని ఢిల్లీలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రియాంకా కక్కర్ మాట్లాడుతూ.. తన భాగస్వామ్య పక్షాలను హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని మండిపడ్డారు. వారికి అతివిశ్వాసం మితిమీరిపోయిందని, ఆ కారణంగానే ఓటమి చవిచూడాల్సి వచ్చిందన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ




ఉత్తరప్రదేశ్, ఢిల్లీలో ఎక్కువ సీట్లు ఇచ్చినప్పటికీ హర్యానాలో ఆప్, సమాజ్ వాదీ పార్టీకి కాంగ్రెస్ తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని మండిపడ్డారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో ఆప్ పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగానే పోటీ చేస్తుందని తెలిపారు. అతివిశ్వాసంతో ఉన్న కాంగ్రెస్, అహంకార బీజేపీపై పోటీ చేసే సామర్థ్యం తమ పార్టీకి ఉందని ప్రియాంకా కక్కర్ అన్నారు.

## బీజేపీకి పెరిగిన బలం.. సావిత్రి జిందాల్ సహా ఇద్దరు ఇండిపెండెంట్లు మద్దతు

**చండీగఢ్:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో 48 స్థానాలతో హ్యాట్రిక్ విజయం సాధించిన బీజేపీకి అన్నీ శుభసంకేతాలే కనిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో గెలిచిన ఇద్దరు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు కమలం పార్టీలో బుధవారంనాడు చేరారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన భారతదేశంలోనే అతి సంపన్న మహిళా ఎమ్మెల్యే సావిత్రి జిందాల్ సైతం బీజేపీకి మద్దతు ప్రకటించే అవకాశం ఉంది. బీజేపీకి మరింత బలం చేకూరుస్తూ స్వతంత్ర ఎమ్మెల్యేలు దేవేందర్ కద్యాన్, రాజేష్ జూన్‌లు బుధవారంనాడు బీజేపీలో చేరారు. బీజేపీ తిరుగుబాటు అభ్యర్థిగా గనౌర్ నుంచి కద్యాన్ పోటీ చేసి గెలుపొందగా, బహదూర్‌గఢ్ నుంచి బీజేపీ అభ్యర్థిపై పోటీ చేసి రాజేష్ జూన్ గెలిచారు. వీరురువురూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ లాల్ బదోలి సమక్షంలో హర్యాన్ ఇన్‌చార్జి ధర్మేంద్ర ప్రధాన్ నివాసంలో కమలం పార్టీలో చేరారు. కాగా, సావిత్ర జిందాల్ గత మార్చిలో బీజేపీలో చేరినప్పటికీ ఆమెకు పార్టీ టిక్కెట్ రాకపోవడంతో హిసార్ నుంచి ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలుపొందారు. 2005, 2009లో ఇదే నియోజకవర్గం నుంచి 74 ఏళ్ల సావిత్రి జిందాల్ గెలుపొందారు. బీజేపీలో ఆమె చేరాలని కోరుకుంటున్నారా అనే దానిపై ఆమెను సంప్రదిస్తునట్టు బదోలి తెలిపారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 48 సీట్లతో సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవసరమైన మెజారిటీ మార్క్‌ను దాటేసింది. తాజాగా ఇండిపెండెంట్లు చేరడంతో ఆ పార్టీకి మరింత బలం చేకూరుతోంది. కాగా, 37 సీట్లతో రెండవ స్థానంలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ మాత్రం ఈ ఎన్నికల ఫలితాలను తాను అంగీకరించడం లేదని, కౌంటింగ్ ప్రక్రియ అనేక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తోంది.

## ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం



ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజనతో పాటు ఇతర సంక్షేమ పథకాల కింద ఫోర్టిఫైడ్ బియ్య పంపిణీ కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. 2028 డిసెంబర్ వరకు ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేసేందుకు బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పీఎంజీకేఏవైలో భాగంగా కేంద్రం వందశాతం నిధులతో పోషకాహారం అందించేందుకు ఫోర్టిఫైడ్ రైస్‌ని అందించేందుకు చర్యలు చేపట్టింది. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రకటన మేరకు కేందినెట్ నిర్ణయం తీసుకున్నది. లక్ష్యిత ప్రజాపంపిణీ వ్యవస్థ, ఇతర సంక్షేమ పథకాలు, సమగ్ర శిశు అభివృద్ధి సేవ అంతటా బలవర్ధకమైన బియ్యం సరఫరా, దేశంలో రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపాలను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పీఎం పోషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఏప్రిల్ 2022లో ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ మార్చి 2024 నాటికి ఇప్పటికే మూడు విడుతలుగా విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ. 17,082కోట్లు ఖర్చు చేయనున్నది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం.. సాధారణ బియ్యంలో పోషకాలను జోడించి ఫోర్టిఫైడ్ రైస్ తయారు చేస్తారు. ప్రజల ఆహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సూక్ష్మపోషకాలు జోడిస్తారు. ఈ సందర్భంగా కేంద్ర కేబినెట్ లోథాల్‌లో నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ అభివృద్ధికి ఆమోదం తెలిపింది. రాజస్థాన్, పంజాబ్ దేశ సరిహద్దు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్రవేసింది. రూ. 4,406కోట్లతో 2,208 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది.

## విజయోత్సాహంతో మోదీని కలిసిన సీఎం నయబ్ సింగ్ సైనీ



**న్యూఢిల్లీ:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నయబ్ సింగ్ సైనీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఢిల్లీలోని ఆయన నివాసంలో బుధవారంనాడు కలుసుకున్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ మోదీ నాయకత్వంలో బీజేపీ హ్యాట్రిక్ విజయాన్ని సాధించడంపై ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టార్ కూడా ఈ సందర్భంగా హాజరయ్యారు. హర్యానాలో బీజేపీ ఘన విజయం మోదీకి దక్కుతుందని, గత పదేళ్లలో ప్రధాని విధానాలు, పథకాలతో పేదలు, యువకులు, మహిళలు ఎంతో లబ్ధి పొందారని ప్రధానితో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ సైని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్క వర్గానికి మోదీ పథకాలు అందుతున్నాయని, ఆయన పథకాలు, ఆయన పట్ల ప్రజలకున్న అపారమైన ప్రేమే ఈ విజయానికి కారణమని చెప్పారు. హర్యానా ప్రజలు, పార్టీ కోసం అహరహం కృషి చేసిన కార్యకర్తలను రుణపడి ఉంటానని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందనే వాతావారణాన్ని కొందరు సృష్టించారని, అయితే మోదీ నాయకత్వంలో పదేళ్లలో తాము చేసిన పనులే తమను గెలిపిస్తాయనే నాలుగు రోజుల క్రితం తాను చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా తాను చేయాల్సింది తాను చేశానని, పార్లమెంటరీ బోర్డు, ఎమ్మెల్యేలు తమ నేతలను ఎన్నుకుంటారని, పార్లమెంటరీ బోర్డు తీసుకునే నిర్ణయానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉంటారని చెప్పారు. పరిశీలకులు వస్తారని, ఏమి జరుగుతుందో చూద్దామని మరో ప్రశ్నకు సమాధానంగా సైని చెప్పారు.

**అనిల్ విజ్ మా నేత**

అధిష్ఠానం కోరుకుంటే తాను ముఖ్యమంత్రిని అవుతానంటూ బీజేపీ సీనియర్ నేత అనిల్ విజ్ చేసిన ప్రకటనపై సైనీ మాట్లాడుతూ, అనిల్ విజయ్ తమ నేత అని, ఆయన ఏదైనా చెప్పి ఉంటే పార్టీ నేతగా చెప్పి ఉండవచ్చని అన్నారు.

## ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలని బీజేపీని కోరడం మూర్ఖత్వం : ఒమర్ అబ్దుల్లా



జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని తొలగించింది బీజేపీ సర్కారేనని, ఇప్పుడు ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలని బీజేపీ సర్కారును కోరడం మూర్ఖత్వమే అవుతుందని జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అగ్ర నేత ఒమర్ అబ్దుల్లా అన్నారు. అయితే ఆర్టికల్ 370 పునరుద్ధరణ కోసం తమ డిమాండ్ కొనసాగుతూనే ఉంటుందని ఆయన చెప్పారు. అవకాశం వచ్చినప్పుడల్లా ఆర్టికల్ 370 పునరుద్ధరణ కోసం తాము పోరాడుతామన్నారు. కేంద్రంలో ప్రభుత్వం మారితేనే ఆర్టికల్ 370 పునరుద్ధరణ సాధ్యపడుతుందని ఒమర్ అబ్దుల్లా అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం తమ ప్రాధాన్యం ఆర్టికల్ 370 కాదని, ప్రజలకు మంచి పాలన అందించడమని, ఈ విషయాన్ని ఎన్నికలకు ముందు కూడా తాను చాలాసార్లు చెప్పానని ఆయన గుర్తుచేశారు. కాగా జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ %-% కాంగ్రెస్ కూటమి ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలని జమ్ముకశ్మీర్ సర్కారు.. కేంద్ర సర్కారును కోరుతుందా..? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. అందుకు ఒమర్ అబ్దుల్లా పైవిధంగా స్పందించారు. జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఎవరు, ప్రమాణ స్వీకారం ఎప్పుడు అనే ప్రశ్నలకు కూడా ఆయన స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ముఖ్యమంత్రి ఎవరనే విషయాన్ని తమ శాసనసభాపక్షం నిర్ణయిస్తుందని అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ఎవరో నిర్ణయమైన తర్వాతనే ప్రమాణస్వీకారం ఎప్పుడు అనే విసయం వెల్లడి అవుతుందని చెప్పారు. అయితే పైకి ఆయన అలా చెప్పినా కాబోయే సీఎం తానేననే విషయం ఆయనకు స్పష్టంగా తెలుసు. ఎందుకంటే తన సొంత పార్టీ నుంచి తాను కూడా మరొకరు ముఖ్యమంత్రి అయ్యే ఛాన్సే లేదు.

# డేగ కాళ్లకు నిఘా నేత్రాలు... టెక్నాలజీతో ఎన్ కౌంటర్లు

**రాయ్‌పూర్ :** ఎన్ కౌంటర్ గురించి టాపిక్ వినిపిస్తే చాలు ప్రజల్లో హై అటెన్షన్ వస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫుల్ అటెన్షన్ ను పోగేసుకున్న ఎన్ కౌంటర్ ఏదంటే అందరికీ ముందుగా గుర్తు వచ్చేది దిశ ఎన్ కౌంటర్. సీపీ సజ్జనార్ ఉన్న సమయంలో ఈ భారీ ఎన్ కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్ కౌంటర్ తో ప్రజల్లో కాస్త భయం వచ్చినా అది కొన్ని రోజులే అని అర్థం అయింది. అత్యాచార కేసులు మాత్రం ఎక్కడ కూడా తగ్గలేదనేది కాదనలేని వాస్తవం. అయితే ప్రస్తుతం మరో డిఫరెంట్ కోణానికి సంబంధించిన ఎన్ కౌంటర్ గురించి తెలుసుకుందాం.మావోయిస్టు ముక్త భారత్ సంకల్పంగా బస్తర్‌లో ఎన్‌కౌంటర్ల పర్వం సాగుతున్న విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ దేశంలోనే రెండో పెద్ద ఎన్‌కౌంటర్ గా చెబుతున్నారు. అబూజ్‌మఢ్ అడవుల్లో దంతెవాడ, నారాయణపూర్ జిల్లాల సరిహద్దులో మావోయిస్టుల క్యాంప్‌పై ఆఖీఉ బలగాలు విరుచుకుపడ్డారు. ఈ భారీ ఎన్‌కౌంటర్ జరగడంతో 31మంది మావోయిస్టులు మరణించారు. గత 8 నెలల్లో 188 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో ప్రాణాలు కోల్పోయారు. అయితే మావోయిస్టులకు గట్టి పట్టున్న దండకారణ్యంలో ఈ ఆపరేషన్ కగార్‌కు దారి చూపిందెవరు అనే ప్రశ్న చాలా మందిలో మెదులుతుంది.మావోయిస్టు స్థావరాలను పోలీస్ బలగాలు ఎలా పసిగట్టాయనేది బిగ్ క్వశ్చన్. కూంబింగ్ ఆపరేషన్లు దండకారణ్యంలో మాములుగా జరుగుతుంటాయి. కానీ ఇప్పట్లా ఈ స్థాయి భారీ ఎన్‌కౌంటర్‌కు మాదిరి ఎప్పుడు జరగలేదు. మరి ఈ సారి



జరిగిన ఎన్ కౌంటర్ కు ఎలా సాధ్యమైంది?.. పోలీసు బలగాలు కళ్లతో కాదు డేగ కాళ్లతో దండకారణ్యాన్ని ఎలా జల్లెడపట్టగలిగాయి? డేగ కాళ్లే ఆపరేషన్ కగార్‌కు నిఘా కళ్లయ్యాయా? అని ఆశ్చర్యపోతున్నారు ప్రజలు. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా జరిగిన ఇంత పెద్ద ఎన్‌కౌంటర్‌కు దారి చూపింది రాటుదేలిన గరుడ పక్షులా? అంటున్నారు కొందరు. అయితే కగార్ కా పీఛే ఈగల్ స్క్వాడ్ సీక్రెట్ మిషన్ ఉంద అనే అనుమానా? కూడా వస్తున్నాయట.పాత రోజుల్లో పావురాలతో రాయబేరం పంపేవాళ్లు అనే విషయం తెలిసిందే. ఆ కాన్సెప్ట్‌కు పోలీసులు మరింత పదను పెట్టి గరుడ టీమ్స్‌ను రంగంలోకి దింపారట. నెదర్లాండ్స్ సహా పలు దేశాల్లో మిలటరీ, నిఘా ఆపరేషన్స్‌లో ఈగల్ స్క్వాడ్ ను వాడుతుంటారు. అసాంఘీశ శక్తుల కార్యకలాపాలను పసిగట్టడంలో ఈగల్ స్క్వాడ్ ఎన్నో సత్ఫలితాలను ఇచ్చిన దాఖలాలు కూడా ఉన్నాయి. డ్రోన్లతో గాలిస్తే యాంటి సోషల్ ఎలిమెంట్స్ అప్రమత్తమయ్యే చాన్స్ ఉంటుంది. అదే గరుడ కాళ్లకు హిడెన్ కెమెరాలను అమర్చి ఎగరేస్తే.. ఇక తిరుగు ఏం ఉంటుంది? విజిలేసినంత ఈజీగా దట్టమైన అడవిలో కూడా ఎక్కడ ఏం జరుగుతుందో తెలుసు కోవడం చాలా సులభం అవుతుంది కదా. అలా ఆపరేషన్ కగార్‌కు ఇన్‌ఫార్మర్ నెట్‌వర్క్ కారణమనేది ఒక వాదన. కానీ ఈ ఈగల్ స్క్వాడ్ ఎత్తుగడను కూడా ఉపయోగించారు అనే టాక్ కూడా ఉంది.అయితే సైనిక స్థావరాలపైన ఎవరైనా డ్రోన్‌లు ఎగరేస్తే వాటిని పసిగట్టి ధ్వంసం చేసేలా తర్ఫీదునిచ్చి ఈగల్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపుతున్నారట. చాలా దేశాల్లో ఈగల్ స్క్వాడ్‌ను బలోపేతం చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల తెలంగాణలో కూడా ఈగల్ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు అధికారులు. నిజామాబాద్, మొయినా బాద్‌లో శిక్షణ ఇచ్చారు కూడా. హోంశాఖ సూచనల మేరకు దండకారణ్యంలో చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో తెలంగాణ ఈగల్ స్క్వాడ్ సేవలను వినియోగించుకున్నారట. గరుడ పక్షి కాళ్లకు అమర్చిన హిడెన్ కెమెరాలు,జీపీఎస్ ట్రాకర్ సాయంతోనే పోలీస్ బలగాలు మావోయిస్టుల స్థావరాలను గుర్తించారని టాక్. మావోయిస్ట్ ముక్ భారత్ సంకల్పంగా కేంద్రం గ్రే హౌండ్స్ తరహాలో .సీఆర్పీఎఫ్ దళాల నుంచి మెరికల్లాంటి జవాన్లను ఎంపిక చేసి కోబ్రా బెటాలియన్లను రూపొందించారట. చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్, బెంగాల్ మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాల్లో జల్లెడ పడుతోన్న కోబ్రా దళాలకు , తెలంగాణ ఈగల్ టీమ్ దిక్సూచిగా మారిందనే సమాచారం కూడా ఉంది.

# మంద కృష్ణ మాదిగ అరెస్ట్‌పై భగ్గుమన్న దళిత సంఘాలు....

- రేవంత్ రెడ్డి సర్కార్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన నాగునూరి శేఖర్ మాదిగ
- ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలి సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలి....



(శుభ తెలంగాణ /హైదరాబాద్)

హైదరాబాద్ లోని లోయర్ ట్యాంక్ బండ్‌లో ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేయడానికి వెళ్తున్న మహా జనశక్తి నేత మంద కృష్ణ మాదిగను తెలంగాణ సర్కారు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్,రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి గురి చేసింది. ఈ ఘటనపై ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ,మాదిగలు ఎస్సీ వర్గీకరణకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి,మాదిగలకు న్యాయం చేయాలని నిరసిస్తూ నిర్వహించిన నిరసన ర్యాలీలో పాల్గొనడానికి మంద కృష్ణ మాదిగ వెళ్తున్న సమయంలో పోలీసులు అక్రమంగా ఆయనను అరెస్ట్ చేశారు. ఈ సంఘటన మాదిగల ప్రజల మధ్య ఆందోళనను కలిగించి,ప్రభుత్వానికి వ్యతిరేకమైన విమర్శలకు దారి తీసింది. ఈ నేపథ్యంలో నాగునూరి మాదిగ మాట్లాడుతూ,"మంద కృష్ణ మాదిగ ను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థ ను అపహాస్యం చేసినట్లేనని ప్రజా పలనా అంటూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని.అలాగే ఇది దళితులను పీడించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంగా జరుగుతుందని.మాదిగలకు ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడుతున్న సమయంలో ఇలాంటి చర్యలు తీసుకోవడం బాధాకరం"అని నాగనూరి శేఖర్ మాదిగ వ్యాఖ్యానించారు. నాగునూరి శేఖర్ మాదిగ,"ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని.మాదిగలకు న్యాయం అందించడానికి ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలి" అని హెచ్చరించారు.మంద కృష్ణ మాదిగ అరెస్ట్‌పై సోషల్ మీడియా,రాజకీయ వర్గాలు తీవ్ర స్థాయిలో స్పందిస్తున్నాయి అని.మాదిగలు మరియు ఇతర సామాజిక వర్గాలు,ఈ ఘటనను ప్రజాస్వామ్య హక్కులు ఉల్లంఘనకు గురవుతున్నాయని."మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలి"అన్నారు. గతంలో కూడా ఎమ్మార్పీఎస్ ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించింది. మాదిగలు ఈ పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లి,ప్రభుత్వ వైఖరిని మార్చాలని,నిరంతరం ప్రయత్నిస్తుందని. గతంలో, మాదిగలు ర్యాలీలలో మరియు ప్రదర్శనలలో పెద్ద సంఖ్యలో పాల్గొని,తమ హక్కులను సాధించేందుకు కృషి చేసిన సంగతి మర్చిపోయారని. ఈ సందర్భంగా నాగునూరి శేఖర్ మాదిగ,రేవంత్ రెడ్డి కి గుర్తు చేశారు. అయితే తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును అమలుపరిచేందుకు పట్టుదలతో పనిచేయాలని వారు కోరుతున్నారు."రేవంత్ రెడ్డి సర్కారు మాదిగలకు న్యాయం చేయాల్సిన బాధ్యతను తీసుకోకపోతే,మేము తమపై తీవ్రంగా పోరాడుతాము" అని నాగునూరి శేఖర్ మాదిగ ప్రకటించారు. ఈ నేపథ్యంలో,మాదిగలు తమ న్యాయ పోరాటాన్ని కొనసాగించేందుకు సన్నద్ధమవుతున్నారు అని."మరింత ఆందోళనలకు తెరలేపకుండా,ప్రభుత్వం మాదిగలకు అర్హతల ప్రకారం న్యాయం అందించాలని మేము కోరుతున్నాం",అని నాగునూరి శేఖర్ మాదిగ పేర్కొన్నారు

# ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్..

-మొదటిపేజీ తరువాయి

ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలంటూ అధికారులను సీఎం ఆదేశించారు. ఆ కమిషన్ 60రోజుల్లో నివేదిక ఇచ్చేలా చూడాలంటూ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నివేదిక వచ్చిన తర్వాత మాత్రమే రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు కొత్త నోటిఫికేషన్లు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. వర్గీకరణనకు 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకోనున్నట్లు రేవంత్ చెప్పారు. మరో 24గంటల్లో కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై కొన్ని రోజులుగా కాంగ్రెస్ సర్కార్ కసరత్తు చేస్తోంది. దీనిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయగా.. పలు అంశాలపై చర్చించిన సబ్ కమిటీ సభ్యులు ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలంటూ తెలంగాణ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, సబ్ కమిటీ సభ్యులు, ఉన్నతాధికారులు సమావేశమై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం కొంతకాలంగా కసరత్తు చేస్తోంది. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. నాలుగుసార్లు సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ చివరకు ఏకసభ్య కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో ఈరోజు రేవంత్ రెడ్డి, కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి... ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

మరోవైపు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను ఇవాళ(బుధవారం) హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల పోస్టులను భర్తీ చేయడాన్ని నిరసిస్తూ మందకృష్ణ ఆధ్వర్యంలో ఇవాళ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ నుంచి మాదిగల నిరసన ప్రదర్శన చేపట్టారు. అయితే ఈ నిరసనను పోలీసుల అడ్డుకున్నారు. మందకృష్ణ మాదిగతోపాటు పలువురు ఎమ్మార్పీఎస్ నేతలను ఖాకీలు అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇందిరాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు, పోలీసులకు మధ్య వాగ్వివాదం తోపులాట, ఉద్రిక్తతకు దారి తీసింది. ఇందిరాపార్క్ ధర్నాచౌక్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకూ నిర్వహించ తలపెట్టిన మాదిగల నిరసన ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్ట్ చేసిన ఆందోళనకారులను నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణకు సీఎం రేవంత్ రెడ్డి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది.

గత ఆగస్టులో ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీఎం రేవంత్ రెడ్డి స్వాగతించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 3, 2023న మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనరసింహ నేతృత్వంలో ఢిల్లీకి పంపి, సుప్రీం కోర్టులో బలమైన వాదనల్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వినిపించిందని అప్పట్లో అసెంబ్లీలో తెలిపారు. అవసరమైతే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ చేయడానికి అవసరమైతే ఆర్డినెన్స్ తెచ్చి రిజర్వేషన్లు అమలు చేస్తామని చెప్పారు. కానీ అలాంటి ప్రయత్నం చేయకుండా ఉద్యోగాలను భర్తీ చేయడంతో మందకృష్ణ మండిపడుతున్నారు. ఇప్పటికే ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో మార్పులు చేస్తే కోర్టు సమస్యలు వస్తాయని అందుకే.. ఆర్డినెన్స్ లాంటి వాటి జోలికి వెళ్లకుండా ముందుగా వన్ మెన్ కమిషన్ వేసి.. గడువులోకగా నివేదిక వచ్చేలా చేసి.. ఆ తర్వాతనే నోటిఫికేషన్లు ఇస్తామని రేవంత్ ప్రకటించారు. మందకృష్ణ ఈ విషయంలో శాంతిస్తారో లేదో చూడాల్సి ఉంది.

# టీడీపీ పూర్వ వైభవం సాధ్యమేనా

**హైదరాబాద్ :** అదొక సుధీర్ఘ రాజకీయ చరిత్ర గల పార్టీ. ఆ పార్టీ ఏర్పాటు చేసింది తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రం ఉన్న సమయంలో ఆ పార్టీకి ఎదురు లేదు.. తిరుగు లేదు. కానీ విభజన అనంతరం ఏపీలో ఆ పార్టీ ఫ్లేస్ పదిలంగానే ఉంది. ప్రస్తుతం అధికారంలో కూడా ఉంది. ఆ పార్టీ ఏదో కాదు టీడీపీనేగత ఎన్నికల్లో కూటమి జనసేన, బీజేపీతో కలిసిన టీడీపీ ఎన్నడూ లేనంతగా ప్రజాదరణతో గెలిచి, ప్రపంచాన్ని ఏపీ వైపు చూసేలా చేసింది. ఏపీలో బలంగా ఉన్న ఈ పార్టీ.. తెలంగాణలో అంత ప్రభావం చూపలేని పరిస్థితి. ఇప్పుడు మళ్ళీ తన పాగా వేయాలని టీడీపీ అధినేత , సీఎం చంద్రబాబు అడుగులు వేస్తున్నారన్నది పొలిటికల్ టాక్.ఏపీలో ప్రస్తుతం అధికారంలో ఉన్న పార్టీగా టీడీపీని చెప్పవచ్చు. కూటమిగా ఏర్పడి విజయాన్ని అందుకున్నా.. టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఏపీలో పట్టు ఉంది కానీ.. తెలంగాణలో పార్టీ ఉనికి అంతగా లేదన్నది టీడీపీ నేతల అభిప్రాయం. తెలుగు రాష్ట్రాల విభజన సమయంలో ఏపీ వైపుకు మళ్లిన టీడీపీ, చిన్నగా తెలంగాణలో కూడా తన పార్టీ పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు పెద్ద ప్లాన్ వేసినట్లు పొలిటికల్ ఎనలిస్టుల విశ్లేషణ.ఉమ్మడి రాష్ట్రం సమయంలో టీడీపీకి తెలంగాణలో కూడా పట్టు ఉండేది. తెలంగాణ వాదం రావడం, ఇప్పటి బీఆర్ఎస్ అప్పుడు టీఆర్ఎస్ తెలంగాణ వాదాన్ని గట్టిగా వినిపించడం, కేంద్రంలో అధికారంలో గల కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం చకచకా సాగాయి. ఆ తరుణంలో నాటి టీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పగ్గాలు చేపట్టింది. ఇక ఉమ్మడి రాష్ట్ర సీఎంగా గల చంద్రబాబు తన మకాం ఏపీకి మార్చేశారు.ఇటువంటి పరిస్థితుల్లో టీడీపీ నుండి టీఆర్ఎస్ లోకి వలసలు సాగాయి. ఇక టీడీపీ పుంజుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో ప్రస్తుతం ఏపీలో అధికార పగ్గాలు తన చేతిలో గల చంద్రబాబు.. తెలంగాణలో టీడీపీ పూర్వ వైభవాన్ని కోరుకుంటున్నారని ఇటీవల కలిసిన మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తెలిపారు. అంతేకాదు తాను టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారుఇదే ఇప్పుడు తెలంగాణ పొలిటికల్ హాట్ టాపిక్. టీడీపీ తెలంగాణలో పుంజుకోవాలంటే.. ఏదో ఒక పార్టీ నుండి నాయకుల వలసలు సాగాల్సిందే. అయితే గతంలో టీడీపీ నుండి ఎక్కువగా వలసలు సాగింది ఇప్పటి బీఆర్ఎస్ లోకి. ఇప్పుడు టీడీపీలోకి వెళుతున్నట్లు ప్రకటించిన తీగల కూడా బీఆర్ఎస్ పార్టీ నుండి వస్తున్న వారే.అందుకే టీడీపీలోకి ఎక్కువగా బీఆర్ఎస్ నేతల వలసల పర్వం సాగుతుందని రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. ఏదిఏమైనా టీడీపీ తెలంగాణ పట్టు కోసం ప్రయత్నిస్తే.. ఏ పార్టీ నుండి వలసలు సాగుతాయో.. అసలు టీడీపీ పూర్వ వైభవం ఇప్పుడున్న పరిస్థితుల్లో సాధ్యమేనా అన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.



## దీపావళికి 2 డీఏలు!

-మొదటిపేజీ తరువాయి

అయితే ప్రభుత్వం మాత్రం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఉద్యోగుల డిమాండ్లపై ఆచితూచి వ్యవహరిస్తోంది. ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని, ఆర్థికపరమైన వాటిని అంశాల వారీగా పరిష్కరిస్తామని మంత్రులు చెబుతున్నారు. అయినా.. ఉద్యోగులు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూనే ఉన్నారు. బుధవారం కూడా ఉద్యోగ సంఘాల ఐకాస చైర్మన్ మారెం జగదీశ్వర్, కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు నేతృత్వంలో సీఎంవోకు వెళ్లారు. సీఎం ముఖ్యకార్యదర్శిని కలిసి తమ డిమాండ్లపై చర్చించారు. కాగా, ఉద్యోగులకు ఒక డీఏ చెల్లింపునకు నెలకు రూ.100 కోట్లకు పైగా అవుతుందని, ఈ లెక్కన ఏడాదికి రూ.1200 కోట్లు అవుతుందని అంచనా వేస్తున్నారు. అదే నాలుగు డీఏలు అమలు చేస్తే.. ఏరియర్స్‌తో కలిపి రూ.7900 కోట్ల భారం ప్రభుత్వంపై పడుతుందని అధికారులు లెక్కలు కడుతున్నారు. ఇదే విషయాన్ని ఉద్యోగ సంఘాల ప్రతినిధులతోనూ చెబుతున్నారు.

**మూడు డీఏలైనా ఇవ్వాలి..**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అధికారులు చెబుతున్న వివరాల నేపథ్యంలో.. ప్రస్తుతానికి ప్రభుత్వం నాలుగు డీఏలు చెల్లించకపోవచ్చనే భావన ఉద్యోగుల్లోనూ వ్యక్తమవుతోంది. దీంతో కనీసం మూడు డీఏలైనా విడుదల చేయాలని కోరుతున్నారు. తాము చేస్తున్న ఒత్తిడి నేపథ్యంలో దీపావళికి రెండు డీఏలను విడుదల చేయాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్లు తెలుస్తోందని టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు 'ఆంధ్రజ్యోతి'తో అన్నారు. కానీ, తాము మాత్రం మూడు డీఏలైనా ఇవ్వాల్సిందిగా కోరుతున్నామని చెప్పారు. డీఏల పెండింగ్ వల్ల ఒక సాధారణ ఉద్యోగి నెలకు రూ.10 వేల వరకు నష్టపోతున్నారని, రూ.70 వేల పైన వేతనం తీసుకునే ఉద్యోగి అయితే నెలకు రూ.15 వేల వరకు నష్టపోతున్నారని వివరించారు. పీఆర్సీ జాప్యం వల్ల మరో రూ.15 వేలు నష్టపోతున్నారని, ఇవన్నీ అమలు చేస్తే ప్రతి ఉద్యోగికీ నెలకు రూ.30 వేల అదనపు వేతనం అందుతుందని తెలిపారు.

## హర్యానా ప్రజలు కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మలేదు..

-మొదటిపేజీ తరువాయి

అదే తరహా రాజకీయం చేస్తామని కేటీఆర్ తెలిపారు.

మోదీ మమ్మల్ని బెదిరించేందుకు ప్రయత్నించాడు. మా చెల్లెలిని జైల్లో పెట్టారు. అయిన సరే మేము తల వంచలేదు. మోడీతోనే పోరాటం చేశాం. అదే పోరాట స్ఫూర్తి కొనసాగుతూనే ఉంటుంది. పేదలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుంది. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అక్రమంగా భూములు గుంజుకోవద్దంటూ మా పార్టీ నేత పట్నం నరేందర్ రెడ్డి ధర్నా చేస్తే ఆయనను అక్రమంగా అరెస్ట్ చేశారు. అక్కడ రైతుల మీద లాఠీ ఛార్జి చేశారు. ముఖ్యమంత్రి నీ కొడంగల్ నియోజకవర్గంలోనే ప్రజలను ఒప్పించకపోతే రాష్ట్రాన్ని ఎట్ల నడిపిస్తావ్? ప్రజల భయాలను, అనుమానాలను నివృత్తి చేసి వాళ్లను ఒప్పించాలి. ఎన్నో రోజులు పోలీసులను పెట్టుకొని ఇలాంటి అరాచకాలు మీరు జరపలేరు. ప్రజాభిప్రాయం మేరకే వాళ్లను ఒప్పించి, మెప్పించి ఏ పరిశ్రమ అయిన పెట్టాలి. మా పార్టీ నేత నరేందర్ రెడ్డితో సహా మీరు అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**ఇచ్చిన హామీల అమలుకు పైసల్లేవంట..**

కానీ మూసీ ప్రక్షాళనకు రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట..

అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ జాబ్ పొగొట్టండి. మీకు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ తెలిపారు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కోటి 60 లక్షల మంది మహిళలు రూ. 2500ల కోసం వేచి చూస్తున్నారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నాడు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేదు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తా అన్నాడు. తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమీషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట. ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు.

## ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ సరికాదు..

-మొదటిపేజీ తరువాయి

ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు బయల్దేరిన మందకృష్ణ మాదిగను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులకు, పోలీసులకు మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు అడ్డుకున్నా తమ ర్యాలీని కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేయకుండానే ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయ నియామక పత్రాలు ఇవ్వడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రిక ఎలా చేపడుతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేయడానికే మాలలతో కుమ్మక్కై మాదిగలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే వరకు, మాదిగల వాటా తేలే వరకు ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు జరపొద్దని మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. పోలీసులు అడ్డుకున్నా ర్యాలీ కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## త్వరలోనే అందరికి రుణమాఫీ చేస్తాం



**హైదరాబాద్ :** రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం అమ్మిన డబ్బులు మూడు రోజుల్లోనే వారి బ్యాంకు అకౌంట్లో జమ చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఏర్పాటు చేసిన రాష్ట్రం లోనే మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లాలో గత సీజన్లో సైతం ధాన్యం కొన్న మూడు రోజుల్లోనే రైతులకు చెల్లింపులు చేశారని గుర్తు చేశారు. వానకాలం ధాన్యానికి సంబంధించి రైతులకు ఏవైనా ఇబ్బం దులు ఏర్పడిన లేదా చెల్లింపులు ఆలస్యమైన జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు ఫోన్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రత్యే కించి సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్ సైతం ఇస్తున్నదని పేర్కొన్నారు. గ్రేడ్ -ఏ ధాన్యానికి క్వింటాలుకు 2320 రూపాయల మద్దతు ధర, సాధారణ రకానికి 2320 రూపాయలు ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించిందన్నారు. మిల్లర్లు సన్న బియ్యంతో పాటు, దొడ్డు రకానికి సైతం ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా దొడ్డు ధాన్యాన్ని తీసుకోవాలని సూచించారు. రెండు లక్షల కన్నా ఎక్కువ ఉన్న వారి రుణాలను వారం పది రోజుల్లో రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

# బతుకమ్మ పువ్వుల సాగుకు ప్రత్యేకం



**కరీంనగర్ :** పువ్వులను దైవంగా పూజించే పండగ బతుకమ్మ పండగ.. నవరాత్రి ఉత్సవాలు వస్తున్నాయంటే చాలు ఓ వైపు అమ్మవారి ఆరాధన, మరోవైపు బతుకమ్మ సంబురాలు సందడి నెలకొంటుంది. దీంతో రంగు రంగుల పువ్వులు అలరిస్తున్నాయి. ఈ గ్రామం బతుకమ్మ పువ్వులకు ప్రత్యేకం. ఈ గ్రామంలో అడుగుపెడుతే చాలు పువ్వుల తోటలు దర్శన స్తాయి. ఈ తోటలను చూడటానికి రెండు కళ్లు సరిపోవు. అయితే.. బతుకమ్మ పండుగ కోసమే.. ఈ గ్రామంలో పువ్వుల సాగు చేస్తున్నారు. జనం ఇక్కడికి వచ్చి.. పువ్వులను కొనుగోలు చేస్తున్నారు.. దాదాపునా అన్ని రకాల పువ్వుల తోటను సాగు చేస్తున్నారు. ఫోన్లో ద్వారా ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. బతుకమ్మ పువ్వుల విలేజీ గురించి ఈ రోజు తెలుసుకుందాం.. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ పువ్వుల సాగుకు ప్రత్యేకం. అయితే ఇక్కడ మాత్రం బతుకమ్మ కోసమే పువ్వుల తోటలను సాగు చేస్తున్నారు. బతుకమ్మ పండుగకు నెల రోజులే ముందే నారు పోస్తారు. బతుకమ్మ పండుగ వచ్చేనాటికి పువ్వులు చేతికొస్తాయి. ఇప్పుడు అన్ని రకాల పువ్వుల పూస్తున్నాయి. బంతి, చామంతి, పట్టుగుచ్చు, గులాబీ తదితర పువ్వుల తోటలు కనబడుతున్నాయి.. రైతులు సాంప్రదాయ పంటలకు బదులు సీజనల్ పంటలను సాగు చేస్తున్నారు.ఇప్పుడు ఈ గ్రామంలో ఎటు చూసిన పువ్వుల తోటలు కనబడుతున్నాయి. ఎక్కడో కశ్మీర్లాగా ఈ ప్రాంతం కనబడుతుంది. అంతేకాదు ఈ పువ్వుల తోటలను చూడటానికి జనం వస్తున్నారు. ఇప్పుడు సద్దుల బతుకమ్మ కోసం ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. దసరా పండుగ కోసం కూడా పువ్వులు. ఆర్డర్ చేసుకుంటున్నారు. ఈ గ్రామంలో అధికంగా పట్టుగుచ్చును సాగు చేస్తున్నారు. బతుకమ్మను పేర్చేందుకు? ప్రతి చుట్టుకు పట్టుగుచ్చు పెడుతారు. దీంతో? ఇక్కడ పట్టుగుచ్చు దొరుకుతుంది. తరువాత. బంతి, చామంతిలను వినియోగిస్తున్నారు. ఈ రెండు పంటలు కూడా ఎక్కువ సాగు చేశారు. మధ్య, మధ్యలో గులాబీలను వాడుతారు. గులాబీలు మొక్కలను కూడా పెంచారు. ఇప్పటి నుంచే పువ్వులను కొనుగోలు చేసి వెళు తున్నారు. ఇప్పుడు ఈ తోటలు బిజిగా మారనున్నాయి. గురువారం సద్దుల బతుకమ్మ పండుగ కావడం తో.. పువ్వులు కోస్తున్నారు. ఈ పువ్వులను కరీంనగర్ నుంచి మాత్రమే కాదు హైదరాబాద్ సహా ఇతర ప్రాంతాల ప్రజలు వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. దీంతో ఇపుడు ఆ గ్రామం మొత్తం సందడి, సందడి గా ఉంది.బతుకమ్మ పండుగ కోసమే? పువ్వుల తోటలను సాగు చేస్తున్నామని రైతులు అంటున్నారు. వివిధ రకాల పువ్వుల తోటలను సాగు చేశామని రైతులు అంటున్నారు. బతుకమ్మ పండుగ కోసం ఈ పువ్వులు వాడుతున్నారని తెలుపుతున్నారు. ఫోన్ ద్వారా ఆర్డర్లు తీసుకుంటున్నారని చెబుతున్నారు.

### సాయంత్రం ట్యాంక్ బండపై సద్దుల బతుకమ్మ

హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద జరిగే సద్దుల బతుకమ్మ వేడుకల్లో దాదాపు 10 వేల మంది మహిళలు పాల్గొనను న్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు సీఎస్ శాంతి కుమారి. సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన సీఎస్.. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీస్ అధికారులతో వేడుకల ఏర్పాట్లపై చర్చించారు. బతుకమ్మ వేడుకలకు మహిళలు భారీగా తరలి వచ్చే అవకాశం ఉండడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ట్యాంక్ బండ్ చిల్డ్రన్ పార్క్‌లో ఉన్న బతుకమ్మ ఘాట్‌తోపాటు నెక్లెస్ రోడ్డులో బతుకమ్మల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ అధికారులను సూచించారు. ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్, బారికేడింగ్ ఏర్పాట్లపై పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతీ శాఖ ఒక సీనియర్ అధికారిని ప్రత్యేకంగా నియమించి ఏర్పాట్లను పర్యవేక్షించాలన్నారు సీఎం శాంతికుమారి.గురువారం సాయంత్రం నాలుగు గంటలకు అమరవీరుల స్మారక కేంద్రం నుండి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ఊరేగింపుగా ట్యాంక్‌బండ్ పైకి చేరుకుంటారని.. వారితోపాటు వందలాది మంది కళాకారులు వివిధ కళారూపాలతో ర్యాలీగా వస్తారని తెలిపారు. ట్యాంక్‌బండ్‌పై జరిగే బతుకమ్మ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.బుద్ధ విగ్రహం, సంజీవయ్య పార్క్ నుండి ప్రత్యేకంగా బాణాసంచా కాల్చే కార్యక్రమం, లేజర్ షో ఉంటుందని వెల్లడించారు. ఇక.. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా.. పండుగ శోభ సంతరించు కునేలా ఇప్పటికే హైదరాబాద్‌లోని 150 ప్రధాన కూడళ్లలో బతుకమ్మలను ఏర్పాటు చేయడంతోపాటు.. జంక్షన్లను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అలాగే.. ప్రధాన కార్యాలయాలను కూడా విద్యుత్ దీపాలతో అలంకరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన మల్లారెడ్డి

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో రేవంత్‌ని కలుసుకు న్నారు. తన మనమరాలి వెడ్డింగ్ కార్డుని ముఖ్యమంత్రికి మల్లారెడ్డి అందజేశారు. వివాహ వేడుకకు హాజరుకావా లని ఆహ్వానించారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో మల్లారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలవడం ఆసక్తికరంగా మారింది. గతంలో రేవంత్ రెడ్డి, మల్లారెడ్డి మధ్య మాటల తూటాలు పేలాయి. సవాళ్లు, ప్రతి సవాళ్లతో రేవంత్ రెడ్డితో ఢీ అంటే ఢీ అన్నారు మల్లారెడ్డి.రేవంత్ రెడ్డి రాష్ట్ర సీఎం అయ్యాక మల్లా రెడ్డి తన వాయిస్ తగ్గించారు. మల్లా రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు కూడా గతంలో ప్రచారం జరిగింది. అయితే బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని మల్లారెడ్డి చాలాసార్లు వివరణ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన రేవంత్‌ను కలవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. తన మనమరాలి పెళ్లి ఉందని, పత్రిక ఇచ్చేందుకు వచ్చానని మల్లారెడ్డి తెలిపారు. దీని వెనుక ఇతర రాజకీయ కారణాలు ఏమీ లేవని చెప్పారు.

### పోస్టు మ్యాన్ నిర్లక్ష్యం...

**ఇంటర్వ్యూ లెటర్ ఆలస్యం, జాబ్ కోల్పోయిన యువకుడు**

**మహబూబ్ నగర్ :** పోస్టల్ శాఖ నిర్లక్ష్యం కారణంగా ఓ యువకుడు ప్రభుత్వ ఉద్యోగం కోల్పోయాడు. అహర్నిశలు శ్రమించి ప్రిపేరయ్యాడు. తీరా జాబ్ చేతికొచ్చే సమయంలో జరిగిన ఘటన ఆ అభ్యర్థికి ఉద్యోగాన్ని దూరం చేసింది. ఈ ఘటన మహబూబ్ నగర్ జిల్లాలో జరిగింది. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపూర్ కి చెందిన నాగరాజు అనే యువకుడు రాష్ట్ర విద్యుత్ శాఖలో సబార్డినేట్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నాడు. ప్రక్రియ దాదాపు పూర్తయింది. అధికారులు గత నెల సెప్టెంబర్ 27 లోపు ఇంటర్వ్యూకి హాజరు కావాలని అభ్యర్థి నాగరాజుకి కాల్ లెటర్ స్పీడ్ పోస్ట్ ద్వారా పంపించారు. కానీ ఆ ఇంటర్వ్యూ లెటర్ పోస్ట్ బాధితుడు నాగరాజుకు అక్టోబర్ 4న అందింది. అంతకు దాదాపు పది రోజుల ముందు రావాల్సిన సబార్డినేట్ పోస్ట్ ఇంటర్వ్యూ లెటర్ ఆలస్యంగా రావడంతో నాగరాజు ఆ ఉద్యోగాన్ని కోల్పోయాడు. దాంతో అధికారులు నాగరాజు బదులుగా ఇంటర్వ్యూకు హాజరైన మరో అభ్యర్థికి పోస్టింగ్ ఇచ్చారు.జరిగిన ఘటనతో అభ్యర్థి నాగరాజుతో పాటు అతడి కుటుంబసభ్యులు షాక్ అయ్యారు. చేతి వరకొచ్చిన కూడు నోటికి రాకుండా అడ్డుకున్నారు అనే తీరుగా... ఇంటర్వ్యూ కాల్ లెటర్ అధికారులు స్పీడ్ పోస్టులో పంపించినా, పోస్టల్ శాఖ, పోస్ట్ మ్యాన్ నిర్లక్ష్యంతో ప్రభుత్వ ఉద్యోగం కోల్పోయామని నాగరాజు, అతడి కుటుంబసభ్యులు తెలిపారు. గవర్నమెంట్ కోల్పోవడానికి పోస్టల్ శాఖనే కారణమంటూ సంబంధిత శాఖ అధికారులతో అభ్యర్థి నాగరాజు, అతడి కుటుంసభ్యులు వాగ్వాదానికి దిగి, న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు, సంబంధిత శాఖ ఏమైనా స్పందించి అభ్యర్థి నాగరాజుకు ఏమైనా సహాయం చేస్తుందా అనేది తెలియాలంటే వేచి చూద్దాం.

## మాదిగ ద్రోహి ప్రధాని నరేంద్ర మోడీ

**బహుజనుల కాంక్షను చంపిన వ్యక్తి మంద కృష్ణ మాదిగ**

**మాదిగ పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి**

**ఎస్సీ వర్గీకరణ విజయం సాధించామని విజయాత్ర చేసి మళ్లీ ఇప్పుడు నిరసన కార్యక్రమాలు చేయడం ఏమిటి?**

**కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పిడమర్తి రవి**




**హైదరాబాద్ :** మాదిగ ద్రోహి ప్రధాని నరేంద్ర మోడీ అని మాదిగ పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు బుధవారం గాంధీభవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉందని మాదిగలకు సమగ్ర న్యాయం జరిగే విధంగా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రంలో మాదిగల 12 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా ఒక అడుగు ముందుకు వేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎన్నో ఉద్యోగ నియామకాలు అవుతుంటే అక్కడ వర్గీకరణ అమలు చేయమని మందకృష్ణ మాదిగ ఎందుకు పోరాటం చేయడం లేదని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు తీర్పు రాగానే వర్గీకరణ అయిపోయిందని సంబురాలు చేసిందుబీజేపీ, మోడీ వలన వర్గీకరణ జరిగిందని మంద కృష్ణ అంటుండుబీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎందుకు వర్గీకరణ చేస్తామని అనట్లేదుమళ్లీ ఉద్యమానికి సిద్ధం అవుతుండుతెలంగాణలో మాదిగలు 12శాతం ఉంటే 7శాతం కోసం కొట్లాడుతుండుఎందుకంటే ఆంధ్రలో ఉన్న మాదిగలకు న్యాయం జరగాలని మంద కృష్ణ ప్రయత్నంతెలంగాణా లో బీజేపీ, టీడీపీ, కూటమి ని బలోపేతం చేయాలని ఆయన ప్రయత్నం చేస్తుండు ఎంఆర్పిఎస్ లో చదువురాని అమాయకులు ఉన్నరువాళ్లకు ఏబిసి వర్గీకరణ గురించి తెలియదన్నారు. ఆంధ్రప్రదేశ్లో మెడికల్ కౌన్సిలింగ్లో మాదిగలకు జరిగే అన్యాయం మందకృష్ణ మాదిగ కు కనిపించడం లేదా అని అన్నారు. కృష్ణ మాదిగల మాటల వెనుక బిజెపి ఉంది ఎస్సీ వర్గీకరణ విజయం సాధించామని విజయాత్ర చేసి మళ్లీ ఇప్పుడు రేవంత్ రెడ్డి అన్యాయం చేశాడంటూ నిరసన కార్యక్రమాలు చేయడం ఏమిటి? వర్గీకరణ అయిపోయింది ఇక ఉద్యమాలు లేవు అని చెప్పి మళ్ళీ ఉద్యమం ప్రారంభించడం వెనక బిజెపి పార్టీ ప్రమేయం ఉందన్న అనుమానాన్ని వ్యక్తం చేసారు. 30 సంవత్సరాల వర్గీకరణ ఉద్యమంలో నీకు కుటుంబ సభ్యుల పాత్ర ఏంటిఅని ప్రశ్నించారు. ఇక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఏబిసిడి చేస్తారో అని తమ ఉనికికి ప్రమాదం వాటిల్లుతుందని ఎమ్మార్పీఎస్ లో వణుకు ప్రారంభమైందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రిజర్వేషన్ ఇవ్వడానికి సిద్ధమయ్యాడువర్గీకరణకు కట్టుబడి ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో ప్రకటించిండుఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి వర్గ ఉప సంఘాన్ని కూడా వేశారన్నారు.డిసెంబర్ లోపు ఖచ్చితంగా మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ రావడం ఖాయంపార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ పై చట్టబద్ధత కల్పించాలి అని బిజెపి ప్రభుత్వం మీద ఒత్తిడి పెట్టకుండా బిజెపి ఇచ్చిన హామీ గురించి మాట్లాడకుండా ధర్నాలు నిరసనలు ఎవరు మెప్పుకోసం మందకృష్ణ మాదిగ చేస్తున్నారని పిడమర్తి రవి ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణపై రేవంత్ రెడ్డి వెనకడుగు వేయలేదు ముందడుగు వేశారు అని మేము మాదిగ సమాజం మొత్తం భావిస్తుందన్నారు.

### భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ చేసే ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం

భారతదేశంలో ఎస్సీ వర్గీకరణ చేసే ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రం అన్నారు.ఉత్తంకుమార్ రెడ్డి మంత్రివర్గ ఉప సంఘం దాని సిఫార్సులు మాదిగలకు అనుకూలంగా ఉంటాయని అన్నారు ఏకసభ్య కమిషన్ నియర్ నియం మాదిగల రాష్ట్రంలో 12% రిజర్వేషన్ సాధించడం కోసమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షులు రాపోలు రాములు , కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరుమర్తి రాజు బోరెల్లి సురేష్ నక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిరహిత పాలనే ద్యేయంగా బిజెపి పాలన



**పెద్దపల్లి :** కేంద్ర, రాష్ట్రల్లో అవినీతిరహిత పాలనే ద్యేయంగా బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ముందుకు సాగుతున్నదని ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఓబీసీ మోర్చా ఆద్వర్యంలో నూతన సభ్యత్వంపై బుదవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం జెండా చౌరస్తా వద్ద సభ్యత్వం స్టాల్ ఏర్పాటు చేసి కార్యకర్తలకు సభ్యత్వం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా కన్వీనర్ రంగు శంకర్ తో కలిసి ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లాలో బీజేపీకి అనుకూల పరిస్థితులు కనపడుతున్నా యని తెలిపారు. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రధాని నరేంద్రమోదీ అహర్నిషలు కృషి చేస్తున్నారని తెలిపారు. దేశ అభివృద్ధి, శాంతి భద్రతలు కాపాడడంలో, దేశరక్షణ విషయంలో అవినీతిలేని పరిపాలన ను చూసి పెద్దసంఖ్యలో యువకులు, ప్రజలు సభ్యులుగా చేరుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదు ప్రతీ ఒక్కరిని భాగస్వాములుగా చేయాల్సి వారు పులుపు నిచ్చారు.

## ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి

**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్**



**కోరుట్ల :** దేశ అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీం కోర్టు ఆగస్టు ఫస్ట్ న ఎస్సీ, ఎస్టీల వర్గీకరణపై ఇచ్చిన సంచలనాత్మక తీర్పును గౌరవిస్తూ తెలంగాణ అసెంబ్లీ నిండు సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ముఖ్యమంత్రిని కోరారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిస్సీ ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు చేస్తున్న నిరసనలో భాగంగా అంబేద్కర్ మాదిగ సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్ ఆద్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను అన్ని ప్రభుత్వ రంగాలతో పాటు డిఎస్సీ లో సైతం వర్గీకరణ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలుపుకోవాలని బుధవారం ఇవ్వనున్న డిఎస్సీ నియామకపు పత్రాలలో ఎస్సీ లకు సంబంధించిన 15 శాతం నియామకాలను అపివేయాలని వర్గీకరణ చేశాకే ఇవ్వాలని కోరారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ కులాల న్యాయ బద్దమైన పోరాటంలో విఘాతం కలిగించే ప్రయత్నాలు మానుకోవాలని వర్గీకరణపై వేసిన అనేక రివ్యూ పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేసిందని ఇది మాల, మాదిగల పంచాయతీ ఏ మాత్రం కాదని ఎస్సీల లోని 59 కులాల సమాంతర ఫలాల పంపిణీ పోరాటం అని పేట భాస్కర్ అన్నారు. అంతకు ముందు అంబేద్కర్ భవన్లో బహుజన పితామహుడు మాన్య కాన్షీరాం వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మాదిగ కుల సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేష్, మండల అధ్యక్షులు జాగర్ల రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ రాజయ్య, సీనియర్ నాయకులు మారంపెల్లి నర్సయ్య, బొల్లే గంగాధర్, తాళ్లపెల్లి రాజగంగారాం, చిట్యాల మధు, వొటారికారి సాయన్న, రాజేందర్, బైరి రవిదాస్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ అభ్యర్థుల నియామక పత్రాలు

**సమావేశానికి బయలుదేరిన అభ్యర్థులు**

**బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ పి, రాంబాబు**




**జగిత్యాల :** హైదరాబాదు లోని ఎల్ బి స్టేడియం లో బుధవారం జరుగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశానికి జగిత్యాల జిల్లా లో నూతనంగా ఎన్నికైన 269 మంది అభ్యర్థులను డి,ఎస్సీ- 2024 అభ్యర్థులకు అపాయింట్ మెంట్ ఆర్డర్ లను తీసుకునేందుకు 7 ఆర్టీసీ బస్సులను జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ రాంబాబు జెండా ఊపి ప్రారంభించారు...ఒక్కొక్క బస్ లో విద్యాశాఖ నుండి ఇద్దరు మండల విద్యాధికారులు ఒక లైసన్ అధికారులు ఒక పోలీసు,మరియు వైద్య శాఖ నుండి ఒక అధికారిని బస్సులను వారి వెంట పంపించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు.. ఈ సంధర్భంగా ఎంపికైన అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాధి కారి జగన్ మోహన్ రెడ్డి,ఏవో, బి డబ్ల్యు ఓ అధికారులు,నరేష్,బిసి,ఎస్సీ, అధికారులు, సాయిబాబా, రాజు కుమార్, మైనార్టీ అధికారి, చిత్రు,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలు వై. రవీందర్ యాదవ్, మురళీకృష్ణ యాదవ్‌ల హౌస్ అరెస్ట్

**కొడంగల్ ఫార్మా ఆందోళన నేపథ్యంలో ముందస్తుగా అరెస్ట్ చేసిన కేశంపేట పోలీసులు**




**వికారాబాద్ :** బీఆర్ఎస్ యువ నాయకులు, కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్, వై. మురళీ కృష్ణ యాదవ్ లను బుధవారం కేశంపేట పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఫార్మాసిటీ కోసం చేపడుతున్న భూసేకరణ వివరాలను తెలుసుకునేందుకు రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు పాదయాత్ర చేపట్టిన నేపథ్యంలో ఏలాంటి ఆందోళన కార్యక్రమాలు నిర్వహించకుండా ఉండేందుకు వారిని కేశంపేట మండలం ఎక్లాసఖాన్ పేట గ్రామంలోని తమ సొంత నివాసంలో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ పచ్చటి పంట పొలాలను ఫార్మాసిటీ పేరుతో ప్రభుత్వం దోచుకునేందుకు ప్రయత్నించడాన్ని నిరసిస్తూ రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాదయాత్ర చేపడితే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో బెదిరింపులకు దిగుతుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు అన్ని వర్గాల ప్రజలకు ఉంటుందని, రైతుల సంక్షేమం కోసం పాటుపడవలసిన ప్రభుత్వం రైతుల భూములను తీసుకునేందుకు ప్రయత్నించడాన్ని ఆ ప్రాంత రైతులు జీర్ణించుకోలేకపోతున్నారని వాపోయారు. బాధిత రైతులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, రైతుల పక్షాన పార్టీ నాయకులు, కార్యకర్తలు పనిచేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## భార్య లంచాలపై భర్త హోం టూర్

**హైదరాబాద్ :** భార్య అక్రమాలను భర్త వెలుగులోకి తీసుకొచ్చాడు. అవినీతి పాల్పుడుతున్న భార్య కోట్లు దోచుకుంటుందని తెలియజేస్తూ ఓ హోంటూర్ వీడియో చేశాడాయన. తమ ఇంట్లో ఎక్కడ చూసినా డబ్బుల కట్టలే ఉన్నాయంటూ చెప్పుకొచ్చారు. తన ఇంట్లోనే కాకుండా ఆమె సోదరులకు కూడా లక్షలు ఇస్తోందని ఖాతాల్లో జమ చేస్తోందని వీడియోలో ఆరోపించారు. మణికొండ మున్సిపల్ డీఈఈగా పని చేస్తున్న దివ్య జ్యోతి అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు భర్త. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కోట్లు కూడబెడుతోందని చెప్పుకొచ్చారు. దివ్యజ్యోతి అవినీతిపై ఆయన ఏకంగా హోం టూర్ లాంటి వీడియో చేశారు. ఇంట్లోని ప్రతి మూలను చూపిస్తూ ఎక్కడెక్కడ డబ్బు కట్టలు ఉన్నాయో చెప్పుకొచ్చారు. దివ్యజ్యోతి ప్రతి రోజూ ఇంటికి భారీగా లంచం డబ్బు తెస్తుందని ఆధారాలతో వెలుగులోకి తీసుకొచ్చాడు భర్త.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు







**మంత్రి పొంగులేటి, ఎంపి ఆర్ఆర్ఆర్, ఐడిసి చైర్మన్ మువ్వాతో కలిసి పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రా ద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలను మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వ హించారు. భద్రాద్రి జిల్లా టీఎన్జీవోస్, జేఏసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, పౌరసరఫరాలు, పంచాయతీ రాజ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, తదితర శాఖల మహిళా ఉద్యోగులు, తీరొక్క పూలతో పేర్చిన భారీ బతుకమ్మలతో కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్నారు. బతుకమ్మల చుట్టూ మహిళా ఉద్యోగులు చేరి బతుకమ్మ పాటలకు కోలాటం వేస్తూ నృత్యాలతో సందడి చేశారు. తెలంగాణ సాంస్కృతిక కళాకారులు బతుకమ్మ పాటలను ఆలపించి ఉత్సాహాన్ని రెట్టింపు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపి రఘు రాంరెడ్డి, కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టరేట్లో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బతుకమ్మ సంబరాలు నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. బతుకమ్మ వేడుకలను నిర్వహించడం పట్ల ఆయా సంఘాల నాయకులకు అభినందనలు తెలియజేశారు. వివిధ ప్రభుత్వ శాఖల మహిళా ఉద్యోగులు తీసుకొచ్చిన బతుకమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, జిల్లాస్త్రీ, శిశు సంక్షేమ అధికారి వేల్పుల విజేత, కొత్తగూడెం సోసైటీ చైర్మన్ మండే వీరహనుమంత్ రావు, ఉద్యోగ సంఘాల బాధ్యులు సంగం వెంకటపుల్లయ్య, అమరనేని రామారావు, కంచర్ల సాయి భార్గవ్, పంచాయతీ రాజ్ మినిస్ట్రీరియల్ జిల్లా అధ్యక్షులు మల్లా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో ఘనంగా ఆయుధపూజ

## ఆయుధ పూజలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్





**అక్టోబర్ 9 భద్రాద్రి కొత్తగూడెం :** బుధవారం హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు దసరా నవరాత్రుల సందర్భంగా ఆయుధ పూజను ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పూజా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు. ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పి టి.సాయిమనోహర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామి, ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఆయుధ పూజ అనంతరం వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడంలో భాగంగా బుధవారం ఆయుధ పూజా కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పోజల్‌కు ప్రణాళికలు రూపొందించాలి


**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**డంపింగ్ యార్డు అప్రోచ్, ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**




**ఖమ్మం** డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పో జల్ కు ప్రణాళికలు రూపొందిం చాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నా రు. బుధవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పర్యటించి ఒకటవ డివిజన్ టి.ఎన్.జి.ఓస్. కాలనీలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి 15 లక్షల రూపాయలతో చేపట్టిన డంపింగ్ యార్డు అప్రోచ్, ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు లతో కలిసి శంకుస్థాపన చేశారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రణాళికలు, తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు ప్రణాళికలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు సంబంధిత అంశాల వివరాలను మంత్రి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ వద్ద ఒకే చోట పెద్ద ఎత్తున చెత్త డంప్ చేయడం వల్ల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, చెత్తను ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరువేరు సేకరణపై మున్సిపల్ సిబ్బందికి శిక్షణ అందించాలని, ప్రజలలో కూడా అవగాహన కల్పించాలని అన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద వేసిన చెత్త డిస్పోజ్ ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని లేని పక్షంలో స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు రూపొం దించి అమలు చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు కూడా రోడ్డు సౌకర్యం ఉండేలా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఒకటవ డివిజన్ లో డంపింగ్ యార్డ్ అప్రోచ్ రోడ్, అంతర్గత రోడ్లకు ప్రభుత్వం కోటి 15 లక్షల రూపాయలు మంజూరు చేసిం దని, ఈ నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతతో కూడిన రోడ్లు, అగ్రిమెంట్ సమయంలోగా వేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్, ఖమ్మం ఆర్డీఓ గణేష్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్. స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## తుకారం గేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తి మిస్సింగ్....

**కేసు నమోదు చేసే విచారణ చేపట్టిన పోలీసులు...**



**(శుభ తెలంగాణ/హైదరాబాద్)** సికింద్రాబాద్ నుండి తుకారం గేట్ కు చెందిన కే.పావని వయసు(30) అనే గృహిణి, తన భర్త కే.బలకృష్ణ(37) అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళ్తే పావని కి బాలకృష్ణ తో 13 ఏళ్ల క్రితం పెళ్లయిందని తమకు ముగ్గురు పిల్లలు ఉన్నారని. తన భర్త కే.బలకృష్ణ ఒక కార్పెంటర్‌గా పని చేస్తున్నాడని, 2024 సెప్టెంబర్ 28న, సాయంత్రం 6:00 గంటలకు ఎప్పటిలాగానే కే.బలకృష్ణ ఇంటి నుంచి బయటకు పనికి వెళ్లాడని భావించిన భార్య కే.పావని, రాత్రి అతను ఇంటికి తిరిగి రాలేదుఅని. గత 6 నెలల్లో, అతను కొన్ని సార్లు ఇంటి నుంచి వెళ్లి 4 రోజుల తరువాత తిరిగి వచ్చేవాడని. అందుకే, ఈసారి కూడా అతను తిరిగి వస్తాడని అనుకుంది. అయితే, ఇప్పటివరకు అతను ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన కే.పావని, తన భర్త కోసం వెతకడంతో ఎక్కడ కనిపించలేదు అని, అలాగే వారి బంధువులను అడిగినా కూడా ఎలాంటి సమాచారం దొరకకపోవడంతో. చివరకు, 2024 అక్టోబర్ 9న తుకారం గేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, అయితే వెంటనే స్పందించిన పోలీసు వారు కేసు నమోదు చేసి ఆమె భర్తను కనుక్కునేందుకు చర్యలు చేపట్టారు తుకారం గేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ తెలిపారు.

తప్పిపోయిన వ్యక్తి వివరాలు :-
భర్త పేరు:లికే.బలకృష్ణ
తండ్రి పేరు:లికే.దయానంద్ (మృతి)
వయసు:లి37 సంవత్సరాలు
ఉద్యోగం: కార్పెంటర్
ఎత్తు:లి5.5”
రంగు:లిసాధారణ
ధరించిన వస్త్రాలు:నీలం జీన్స్, నీలం టీ-షర్ట్
భాషలు: తెలుగు, హిందీ.
ప్రజలకు ఈ వ్యక్తి గనుక ఎవరికైనా కనిపిస్తే తుకారం గేట్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని పోలీసు వారు విజ్ఞప్తి చేశారు .

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్** మండలంలోని వివిధ గ్రామాల లో ప్రతిష్టించిన దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ జెడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి బుధవారం స్థానిక నాయకులతో కలిసి దుర్గామాత మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వంగళ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ దుర్గాదేవి నీ పూజించిన వారందరికీ అంతా మంచి జరుగుతుందని దుర్గాదేవి అమ్మవారు చాలా శక్తివంతమైన దేవత అని ఆ యొక్క దేవత ఆశీర్వాదంతో మండల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అష్ట ఐశ్వర్యాలు సిద్ధించాలని ఆ అమ్మవారిని కోరుకున్నానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నోనేటి సంపత్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు గొడుగు రాజ కొమురయ్య, మాజీ ఎంపిటిసి జట్టి దేవన్న, వెలుతురు రమేష్, ఈర్ల శ్రీనివాస్, కొట్టే రవి, చొప్పరి శ్రీనివాస్, సిరంగి రమేష్, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అమ్మవారి పల్లకి సేవ.



**కమలాపూర్** హనుమకొండ జిల్లా కమలాపూర్ మం డలంలోని ఉప్పల్ గ్రామంలో యువత పెద్ద సంఖ్యలో అమ్మవారి ఉపాసకులుగా మారారు అమ్మవారి దీక్ష తీసుకొని భవాని దీక్షి పూని , భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే అమ్మవారి పల్లకి సేవను అంగరంగ వైభవంగా నిర్వహించారు గ్రామంలోని వీధుల్లో అమ్మవారి పల్లకి తో పాటలు పాడుతూ నినాదాలు చేస్తూ అమ్మవారిని ఊరేగించారు. యువత ముఖ్యంగా ఈ పల్లకి సేవలో పాల్గొనడం ఎంతో విశేషం. ఈ కాలంలో ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ మొబైల్ ఫోన్లతో బిజీ బిజీగా సమయాన్ని వృధా చేస్తున్న యువతకి భక్తి కార్యక్రమాల వైపు వెళ్లడం ధర్మ పరిరక్షణకై భవాని మాతను పూజించడం అత్యవసరమని గ్రామంలోని పెద్దలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రుద్ర యూత్ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొన్నారు

## జీళ్ల చెరువు గ్రామంలో మహా అన్నదానం

**దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

**ఖమ్మం** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా శ్రీరామ భజన భక్త మండలి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి బీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ .మాదాసు ఉపేందర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని బీంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్ చేతుల మీదుగా ప్రారంభించారు.

# ఈ నీరు అమృతం కన్నా ఎక్కువే..



బార్లీలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. అందుకే.. బార్లీని గరిబోళ్ల సంజీవని అంటారు.. బార్లీ ఆరోగ్యానికి చాలామంచిది.. ఇది శరీరానికి ఎన్నో పోషకాలు అందించడంతోపాటు.. చల్లగా ఉంచుతుంది. బార్లీ నీరు రెగ్యులర్‌గా తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.. వాస్తవానికి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి, కాలేయాన్ని నిర్విషీకరణ చేయడానికి చాలా మంది ఇప్పుడు డిటాక్స్ పానీయాలపై ఆధారపడుతున్నారు. ఇలాంటి వాటికి బార్లీ నీరు ఉత్తమం.. బార్లీ నీరు ఫైబర్, యాంటీఆక్సిడెంట్స్ వంటి పోషకాలతో నిండి ఉంటుంది. రెగ్యులర్ గా గ్యాస్-హార్ట్ బర్న్, డీహైడ్రేషన్ సమస్యలతో బాధపడేవారు ఈ బార్లీ నీటిని తాగవచ్చు.. ఇందులో ఫైబర్ ఉంటుంది.. ఇది మంచి జీర్ణ ఆరోగ్యాన్ని నిర్వహించడానికి, మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ తో బాధపడేవారికి బార్లీ నీరు సంజీవని లాంటిది.. వేడి వాతావరణంలో కూడా శరీరాన్ని చల్లగా ఉంచేందుకు ఈ డిటాక్స్ డ్రింక్ సహకరిస్తుంది. బార్లీ నీటి వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. కిడ్నీలు క్లీన్ : బార్లీ వాటర్ తాగడం వల్ల శరీరంలోని అన్ని కాలుష్య కారకాలు బయటకు వెళ్లిపోతాయి. కిడ్నీలు క్లీన్ అవుతాయి.. ఎలాంటి వ్యర్థాలు పేరుకుపోవడానికి అనుమతించవు. ఇది కిడ్నీ స్టోన్స్, ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బార్లీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని వివిధ వ్యాధుల నుండి రక్షిస్తాయి.బరువు తగ్గుతుంది: బరువు తగ్గేందుకు ఉదయం, మధ్యాహ్నం జిమ్‌కి వెళ్లేవారు బార్లీ వాటర్‌ను రెగ్యులర్‌గా తాగవచ్చు. బార్లీ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను గ్రహిస్తుంది. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది.గుండెకు మంచిది: అధిక రక్తపోటుతో బాధపడేవారు సైతం బార్లీ నీటిని తాగవచ్చు. బార్లీ నీరు అధిక రక్తపోటును అదుపులో ఉంచడంతోపాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బార్లీ తీసుకోవడంతోపాటు మీరు ఉపయోగించే ఉప్పు పరిమాణాన్ని తగ్గించాలి. ఇది కిడ్నీ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది.

# ఆరోగ్యానికి మంచిది కదాని వీటిని తెగ తినేస్తున్నారా?




నేటి జీవన శైలి కారణంగా ప్రతి ఒక్కరూ అధిక బరువుతో బాధపడుతున్నారు. అయితే అధిక మంది సులువుగా బరువు తగ్గడానికి చియా విత్తనాలు తింటుంటారు. పోషకాహార నిపుణులు కూడా చియా విత్తనాలను తీసుకోవాలని సూచిస్తుంటారు. బరువు తగ్గాలనుకునే వారికి, ఈ గింజలు బాగా ఉపయోగపడతాయి. దీంతో ప్రతిరోజూ ఉదయం చియా సీడ్ వాటర్ తాగుతుంటారు. వీటిని తాగితే బరువు కోల్పోవడం కూడా వాస్తవమే. అయితే వీటిని తీసుకుంటే శరీరానికి ఇతర నష్టాలు కూడా జరుగుతాయి. చియా గింజలు తినడం వల్ల శరీరంపై ఎలాంటి ప్రభావాలు ఉంటాయో ఇక్కడ తెలుసుకుందాం..చియా విత్తనాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల అజీర్ణం ఏర్పడుతుంది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. పేగుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఫైబర్ ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ ఎక్కువ తీసుకోవడం వల్ల సమస్యలు వస్తాయి. అధిక ఫైబర్ జీర్ణక్రియకు అంతరాయం కలిగిస్తుంది.చియా గింజల్లో పీచు ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు మేలు చేస్తాయి. కానీ పీచు ఎక్కువగా తినడం వల్ల పేగులు ఆ కార్బోహైడ్రేట్లను గ్రహించలేవు. ఫలితంగా, రక్తంలో చక్కెర స్థాయిలు మారవచ్చు. మీరు విడిగా ఇన్సులిన్ తీసుకున్నప్పటికీ, ఈ విత్తనాలకు దూరంగా ఉండటం మంచిది.చియా విత్తనాలకు అలెర్జీ సాధ్యమే. ఈ విషయం వివిధ అధ్యయాల్లో రుజువైంది. మీకు ధాన్యం ఆధారిత ఆహారాల అలెర్జీ అయినట్లయితే వీటిని తీసుకోకపోవడమే మంచిది. ఈ గింజల్లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఈ పదార్థం అధికంగా శరీరంలోకి ప్రవేశిస్తే, రక్తపోటులో తేడాలు వస్తాయి. చియా విత్తనాలను రోజూ తినడం వల్ల రక్తపోటు సాధారణం కంటే తగ్గుతుంది.

# పెర్ఫ్యూమ్ నేరుగా చర్మంపై అప్లై చేస్తున్నారా?



నిత్యం పెర్ఫ్యూమ్ వేసుకోవడం చాలా మందికి అలవాటు. దీని మత్తైన వాసన మనసుకు హాయినిస్తుంది. నిజానికి, పెర్ఫ్యూమ్ ఆల్కహాల్‌లో వివిధ రసాయనాలను కలిపి తయారు చేస్తారు.చాలా మంది ఆ పెర్ఫ్యూమ్‌ను నేరుగా చర్మంపై అప్లై చేస్తారు. దీని వల్ల తీవ్ర ప్రభావాలు చర్మంపై పడతాయని నిపుణులు అంటున్నారు.నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ పద్ధతి అస్సలు మంచిది కాదు. చర్మంపై నేరుగా పెర్ఫ్యూమ్ అప్లై చేయడం వల్ల వివిధ రకాల ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. పెర్ఫ్యూమ్‌లోని ఆల్కహాల్ చర్మంలోని తేమను గ్రహిస్తుంది. దీంతో చర్మం పొడిబారుతుంది. ఇందులో ఉండే న్యూరోటాక్సిన్స్ కూడా నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయి.చర్మంపై పెర్ఫ్యూమ్ రెగ్యులర్ ఉపయోగం చర్మం చికాకును కలిగిస్తుంది. ముఖ్యంగా సున్నితమైన చర్మం ఉన్నవారికి మరింత హానికరం.పెర్ఫ్యూమ్‌ను క్రమం తప్పకుండా ఉపయోగిస్తే చర్మంపై బ్యాక్టీరియా పెరుగుతుంది. సువాసనలలోని రసాయనాలు హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తాయి. ఇది చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని బాగా పెంచుతుంది. చాలా పెర్ఫ్యూమ్‌లలో థాలేట్స్, స్టైరిన్, గెలాక్సోలైడ్స్, గ్లైకాల్స్ వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శరీరంలోకి అధికంగా చేరితే, శ్వాసకోశ వ్యవస్థను దెబ్బతీస్తుంది. శ్వాసకోశ నష్టంతో పాటు ఇటువంటి సమ్మేళనాల ప్రభావాలకు చాలా మందికి అలెర్జీ వస్తుంది. ఫలితంగా శ్వాస సమస్యలు తలెత్తుతాయి.

# యూరిక్ యాసిడ్‌తో ఇబ్బందిపడుతున్నారా?



హై బ్లడ్ యూరిక్ యాసిడ్ లెవెల్స్ ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగినప్పుడు, శరీరంలో టాక్సిన్స్ స్థాయి కూడా పెరుగుతుంది.యూరిక్ యాసిడ్ శరీరంలోని ప్యూరిన్స్ అనే పదార్థాలను విచ్ఛిన్నం చేస్తుంది. రక్తంలో అధిక యూరిక్ యాసిడ్ స్థాయిలు ఉంటే అనతి కాలంలోనే మూత్రపిండాల సమస్యలను కలిగిస్తాయి. వాటి పనితీరును దెబ్బతీస్తుంది.కిడ్నీలో యూరిక్ యాసిడ్ చేరితే అవి సరిగ్గా పని చేయవు. చేతులు, కాళ్ల వాపులు, కాళ్ల నొప్పులు వంటి సమస్యలు కూడా తలెత్తుతాయి. కాబట్టి యూరిక్ యాసిడ్ స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి, గౌట్ సమస్యను నివారించడానికి సరైన ఆహార నియమాలు అనుసరించాలి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. పసుపులో కర్కుమిన్ అనే ప్రత్యేక సమ్మేళనం ఉంటుంది. ఇన్‌ఫ్లమేటరీ సమస్యలను దూరం చేయడంలో పసుపు ఉపయోగపడుతుంది. పసుపులో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇది కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. యూరిక్ యాసిడ్ రోగులు ప్రతిరోజూ ఉదయం కొద్దిగా పసుపు, చెరకు బెల్లం తింటే మంచిది.యూరిక్ యాసిడ్ నివారించడంలో అల్లం కూడా ప్రభావవంతంగా పని చేస్తుంది. అల్లంలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఇందులో అధికమే. ప్రతిరోజూ కనీసం రెండు కప్పుల అల్లం టీ తాగాలి. ఇది జీర్ణ సమస్యలను పరిష్కరించడంతోపాటు నొప్పిని కూడా తగ్గిస్తుంది. ధనియాలు కూడా యూరిక్ యాసిడ్ నిరోధించడానికి చాలా బాగా పనిచేస్తాయి. కాబట్టి ధనియాలు ఉడికించి తయారు చేసిన టీ తీసుకుంటే ఈ సమస్య తగ్గుముఖం పడుతుంది. ఈ గింజలు నానబెట్టిన నీటిని ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో తాగినా ప్రయోజనం ఉంటుంది.

# పుట్టగొడుగులు ఆరోగ్యానికి మంచివేనా?



పుట్టగొడుగులను వాటి అనేక ఆరోగ్య ప్రయోజనాల కోసం సాంప్రదాయ ఔషధం, వంటకాలలో శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడం నుండి అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడం వరకు పుట్టగొడుగులు మన మొత్తం శ్రేయస్సు కోసం విస్తృత శ్రేణి ప్రయోజనాలను అందిస్తాయి. పుట్టగొడుగుల ఆరోగ్య ప్రయోజనాలు, ప్రత్యేకమైన ప్రయోజనాలను అందించే వివిధ రకాల పుట్టగొడుగులను ఒకసారి చూద్దాం.

**పుట్టగొడుగు ఆరోగ్య ప్రయోజనాలు..** పుట్టగొడుగులలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. ఇవి బరువు నిర్వహణ కోసం ఏదైనా ఆహారానికి అద్భుతమైన అదనంగా ఉంటాయి. వీటిలో ఫైబర్ కూడా ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియలో సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే పుట్టగొడుగులు విటమిన్ డి, విటమిన్ బి, పొటాషియం, సెలీనియం వంటి విటమిన్లు, ఖనిజాలకు మంచి మూలం. ఇవన్నీ మన ఆరోగ్యానికి చాలా అవసరం. పుట్టగొడుగుల అత్యంత ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాల్లో ఒకటి వాటి రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు. షైటేక్, మైటేక్ వంటి కొన్ని రకాల పుట్టగొడుగులు రోగనిరోధక పనితీరును మెరుగుపరచడానికి అలాగే శరీరంలో వాపును తగ్గించడానికి ఉపయోగపడే సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఈ పుట్టగొడుగులను తరచుగా సాంప్రదాయ వైద్యంలో వివిధ అనారోగ్యాలను నివారించడానికి, చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. పుట్టగొడుగుల మరొక ముఖ్య ప్రయోజనం వాటి యాంటీఆక్సిడెంట్ కంటెంట్. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి మన కణాలను రక్షించడంలో సహాయపడే సమ్మేళనాలు. ఇవి క్యాన్సర్, గుండె జబ్బులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తాయి. మీ ఆహారంలో పుట్టగొడుగులను చేర్చడం ద్వారా మీరు ఈ ముఖ్యమైన యాంటీఆక్సిడెంట్లను తీసుకోవడం పెంచుకోవచ్చు. అలాగే ఈ పరిస్థితులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

# మెంతి ఆకులు, గింజలు గొప్పతనం తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు!



మెంతులు మాత్రమే కాదు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతికూర కూడా కీలక పాత్ర పోషిస్తుంది. మెంతికూరను మనం ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. మెంతులు మన ఆరోగ్యానికి ఎంత దోహదపడతాయో, మెంతికూర తినడం వల్ల మరెన్నో ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. మెంతికూరలో యాంటీ డయాబెటిక్ గుణాలు ఉన్నాయి. మెంతికూరను ఆహారంలో చేర్చుకుంటే మధుమేహం కంట్రోల్ ఉంటుంది. మెంతి ఆకుల్లో ప్రొటీన్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. అవి మన శరీరానికి కావలసిన పోషకాలను అందజేసి మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మెంతి గింజల ఆకులు అనేక వ్యాధులకు ఔషధంగా ఉపయోగపడతాయని పరిశోధనలో వెల్లడైంది.మెంతికూరతో ఉపయోగించడంటైప్ వన్,టైప్ టూ మధుమేహంతో సంబంధం ఉన్న లక్షణాలను తగ్గించడంలో మెంతి ఆకులు చాలా కీలకంగా ఉపయోగపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి మన ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. మెంతులు మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తాయి. ఇందులోని యాంటీ-వైరల్ లక్షణాలు అనేక నొప్పులు, వాపులను తగ్గించడంలో బాగా పని చేస్తాయి. మెంతులు లైంగిక సమర్థతకు కూడా పెంచుతుంది. లైంగికంగా చాలా వీక్ గా వున్న వారికి మెంతికూర తినడం వల్ల వారి సమర్థతకు బాగా ఉపయోగపడతాయి. మెంతులు మలబద్ధకం, ప్రేగు సంబంధిత ఆరోగ్య సమస్యలు, మూత్రపిండాల వ్యాధి, కాలిన గాయాలు, ఇతర ఆరోగ్య సమస్యల చికిత్సలో బాగా పని చేస్తాయి. మనం రోజువారీ ఆహారంలో మెంతులు లేదా మెంతి గింజలు చేర్చుకోవడం మంచిదని నిపుణులు సూచించారు. మెంతికూరలోని పోషకాలు గుండెకు మేలు చేస్తాయి. మెంతికూరలో ఉండే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అంతేకాదు కంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మెంతికూరలో విటమిన్ కె పుష్కలంగా ఉంటుంది, కాబట్టి దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. మెంతికూర తినడం వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి. మెంతులు రక్తాన్ని శుద్ధి చేస్తాయి.

మెంతులు మన జుట్టు , చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇన్ని ప్రయోజనాలతో మెంతికూరను ఆహారంలో భాగం చేసుకోవడం మంచిది. కానీ అతిగా తినడం వల్ల అనర్థాలకు కూడా దారి తీస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈవిషయాన్ని దృష్టిలో ఉంచుకుని, తగినంత పరిమాణంలో మెంతి కూర తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110